https://teluguislam.net



# ఖజా ఉపవాసాలు

**75వ అంశం :** ఒక రమజాన్‌లో ఉండలేకపోయిన ఉపవాసాలను మళ్లీ రమజాన్ మాసం రాకముందు ఎప్పుడయినా పూర్తి చేసుకోవచ్చు.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ يَكُوْنُ عَلَيَّ الصَّوْمُ مِنْ رَمَضَانَ فَمَا أَسْتَطِيْعُ أَنْ أَقْضِيَ إِلَّا فِيْ شَعْبَانَ. متفق عليه[1] (صحيح)

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : రమజాన్ మాసంలో నేను కొన్ని ఉపవాసాలు పాటించలేకపోయేదాన్ని. మళ్లీ షాబాన్ మాసం వస్తే గాని ఆ ఉపవాసాలను పూర్తి చేసుకోవటానికి నాకు అవకాశం దొరికేది కాదు. (బుఖారీ-ముస్లిం)[1]

**76వ అంశం:** తప్పిపోయిన ఫర్జ్ ఉపవాసాలను (వేరే దినాల్లో) నిరంతరాయంగానయినా పాటించవచ్చు లేదా విడివిడిగానయినా పాటించవచ్చు.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: نَزَلَتْ فَعِدَّةٌ مِنْ أَيَّامٍ أُخَرَ مُتَتَابِعَاتٌ فَسَقَطَتْ مُتَتَابِعَاتٍ. رواه دار قطني[2] (صحيح)

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) ఇలా అంటున్నారు: ఉపవాసం విషయంలో ముందుగా (రమజాన్ మాసంలో ఉండలేకపోయిన) ఉపవాసాలను వేరే దినాల్లో నిరంతరాయంగా పాటించాలి" అనే ఆజ్ఞ అవతరించింది. కాని ఆ తర్వాత ఆ ఆజ్ఞ రద్దయింది. (దారెఖుత్నీ-సహీహ్)[2]

قَالَ ابْنُ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا: لَابَأْسَ أَنْ يُفَرِّقَ لِقَوْلِ اللهِ تَعَالَى: فَعِدَّةٌ مِنْ أَيَّامٍ أُخَرَ رواه البخاري[3]

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా అంటున్నారు: (రమజాన్ మాసంలో ఉండలేకపోయిన ఉపవాసాలను వేరే దినాల్లో) విడివిడిగానయినా పాటించవచ్చు. ఎందుకంటే దేవుడు, "వాటి సంఖ్యను వేరే దినాల్లో పూర్తి చేసుకోవాలి" అని అంటున్నాడు. (బుఖారీ)[3]

**77వ అంశం:** చనిపోయిన వ్యక్తి ఫర్జ్ ఉపవాసాలు ఖజా (పూర్తి) చేయవలసి ఉంటే వాటిని అతని వారసులు పూర్తి చేయాలి.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (مَنْ مَاتَ وَعَلَيْهِ صِيَامٌ صَامَ عَنْهُ وَلِيُّهُ) متفق عليه[1]

---

1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 703వ హదీసు

2) నైలుల్ అవ్‌తార్ గ్రంథంలోని ఉపవాసాల ప్రకరణం

3) ఉపవాసాల ప్రకరణం

https://teluguislam.net



హజ్రత్ అయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా ఖజా ఉపవాసాలు పూర్తి చేయకుండా చనిపోతే (అతని తరపున) అతని వారసుడు వాటిని పూర్తి చేయాలి.
(బుఖారీ-ముస్లిం)[1]

**78వ అంశం: నఫిల్ ఉపవాసాలను మధ్యలో విరమిస్తే వాటిని తిరిగి పూర్తి చేసుకోవలసిన అవసరం లేదు**

**عَنْ أُمِّ هَانِئٍ قَالَتْ: لَمَّا كَانَ يَوْمَ الْفَتْحِ – فَتْحِ مَكَّةَ – جَاءَتْ فَاطِمَةُ فَجَلَسَتْ عَنْ يَسَارِ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ وَأُمُّ هَانِئٍ عَنْ يَمِينِهِ قَالَتْ: فَجَاءَتِ الْوَلِيدَةُ بِإِنَاءٍ فِيهِ شَرَابٌ فَنَاوَلَتْهُ فَشَرِبَ مِنْهُ ثُمَّ نَاوَلَهُ أُمَّ هَانِئٍ فَشَرِبَتْ مِنْهُ فَقَالَتْ: يَا رَسُولَ اللهِ! لَقَدْ أَفْطَرْتُ وَكُنْتُ صَائِمَةً، فَقَالَ لَهَا: (أَكُنْتِ تَقْضِينَ شَيْئًا؟ قَالَتْ: لَا، قَالَ: فَلَا يَضُرُّكِ إِنْ كَانَ تَطَوُّعًا) رواه ابوداود[2] (صحيح)**

హజ్రత్ ఉమ్మె హానీ (రజి) కథనం : విజయం నాడు అంటే మక్కా విజయం నాడు ఫాతిమా (రజి.అన్హా) వచ్చి దైవప్రవక్త (సల్లం)కు ఎడమప్రక్కన కూర్చున్నారు. నేను (ఉమ్మెహానీని) ఆయనకు కుడిప్రక్కన కూర్చున్నాను. ఇంతలో ఓ బానిసరాలు పానీయం నిండి ఉన్న పాత్ర తీసుకొని వచ్చి దైవప్రవక్త(సల్లం)కు ఇచ్చింది. ఆయన ఆ పానీయం కాస్త త్రాగి మిగిలింది నాకిచ్చారు. నేను దాన్ని తీసుకొని త్రాగి "దైవప్రవక్తా! ఈ రోజు నేను ఉపవాసమున్నాను. (మీ ప్రసాదం త్రాగేందుకు) నేను దాన్ని విరమించేశాను" అని చెప్పాను.

అందుకాయన "నువ్వు ఖజా ఉపవాసం ఉన్నావా?" అని అడిగారు. నేను కాదన్నాను. అప్పుడాయన "ఒకవేళ అది నఫిల్ ఉపవాసమయితే (దాన్ని విరమించటంలో) ఎలాంటి తప్పులేదు" అని అన్నారు.
(అబూదావూద్)[2]

**79వ అంశం :** ఎవరయినా ఇఫ్తార్‌వేళ ఆకాశం మేఘావృతమై ఉండటం వల్ల ఇఫ్తార్ సమయం అయిందనుకొని ఇఫ్తార్ చేసిన తర్వాత సూర్యుడు ఇంకా అస్తమించనే లేదని తెలిస్తే ఆ రోజు ఉపవాసాన్ని తిరిగి పాటించవలసి ఉంటుంది. అదే విధంగా సహ్రీ చేసిన తర్వాత తాము సహ్రీ చేస్తున్నప్పటికే ఉషోదయం అయిపోయిందని తెలిస్తే ఆ రోజు ఉపవాసాన్ని కూడా తిరిగి పాటించవలసి ఉంటుంది. అయితే పై రెండు పరిస్థితుల్లోనూ కప్ఫారా (పరిహారం) చెల్లించవలసిన అవసరం లేదు.

---

1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 704 వ హదీసు
2) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2145వ హదీసు

https://teluguislam.net



عَنْ أَسْمَاءَ بِنْتِ أَبِي بَكْرٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَتْ: أَفْطَرْنَا عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِيْ يَوْمِ غَيْمٍ ثُمَّ طَلَعَتِ الشَّمْسُ، قُلْتُ لِهِشَامٍ: أُمِرُوْا بِالْقَضَاءِ؟ قَالَ: فَلَا بُدَّ مِنْ ذٰلِكَ. رواه ابن ماجه (صحيح)

హజ్రత్ అస్మా బిన్తె అబూబక్ర్ (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) కాలంలో ఓ రోజు మేము అకాశం మేఘావృతమై ఉండటం మూలంగా (వేళ అయిందని భావించి) ఇఫ్తార్ చేసుకున్నాము. తర్వాత కాసేపటికి మళ్లీ సూర్యుడు కనిపించాడు.

(ఈ హదీసు ఉల్లేఖకుల్లో ఒకరైన ఉసామా ఇలా అంటున్నారు:) నేను హిషామ్ గారిని అడిగాను, "మరి దీనిమూలంగా ఆ ఉపవాసాన్ని తిరిగి పాటించాలని ప్రజలకు ఆదేశించబడిందా?"అని. అందుకాయన "తిరిగి పాటించటం తప్ప గత్యంతరం ఏముంది?" అని అన్నారు.

*(ఇబ్నెమాజా-సహీహ్)*★

★ అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1358వ హదీసు